జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి మంగళవారం 2 జూన్ 2026 సంపుటి : 16 సంచిక : 307 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## వివోఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి:

మండల వివో సంఘం అధ్యక్షురాలు పవిత్ర



**మోమిన్‌పేట జూన్ 1 (ప్రజా జ్యోతి):** గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమంలో కీలక పాత్ర పోషిస్తున్న వివోఏల విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మండల వివోఏల సంఘం అధ్యక్షురాలు పవిత్ర డిమాండ్ చేశారు. సోమవారం మండల సమైక్య కార్యాలయం ఎదుట ప్లకార్డులు పట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వివోఏలు అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో అధిక పనిభారం మధ్య విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.వివోఏలకు కనీస వేతనం అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లపై సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివోఏలు మల్లేశం పోచమ్మ రేష్మ శశికళ రివిక మమత తదితరులు పాల్గొన్నారు.

## -పేదల సొంతింటి కళ నెరవేరింది

- చెన్గేష్ పూర్ లో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

-ఎంపిడిఓ తో కలిసి ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ప్రవీణ్ గౌడ్





**తాండూరు జూన్ 1 ప్రజా జ్యోతి :-** పేదల సొంతింటి కళ నెరవేర్చాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని తాండూరు మండలం చెన్గేష్ పూర్ గ్రామ సర్పంచు వై ప్రవీణ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. సోమవారం రోజు తాండూరు ఎంపీడీవో విశ్వప్రసాద్, హౌసింగ్ ఏఈ గణేష్, ఉపసర్పంచ్ జీ శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు వై శ్రీశైలం గౌడ్ ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కుదుముల లక్ష్మి, కిష్టప్ప, కుర్వ మమత,నర్సిములు, కుర్వ గోవింద్, గొట్లపల్లి లక్ష్మి, శ్రీనివాస్, కుర్వ శ్రీలత, నర్సిములు, మాల జగ్గమ్మ గోవింద్ ల సమక్షంలో నూతన గృహప్రవేశం కార్యమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకంలో భాగంగా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసి పేద ప్రజల సొంతింటి కళ నెరవేర్చాలన్న లక్ష్యానికి చేరుకుంటుందని చెప్పారు. ఏ ప్రభుత్వానికి సాధ్యం కానీ పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే విధంగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ద్వారా ఐదు లక్షల సహాయం అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పారు. అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు పేదల సొంతింటి కళ నేడు నిజమైందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీరప్ప, వార్డు సభ్యులు బోయిని గుండప్ప, గ్రామస్తులు కోటిగా నరేష్ కుదుముల శివకుమార్ స్థానిక ప్రజలు లబ్ధిదారులు ఉన్నారు.

## తెలంగాణఉద్యమకారుల పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది





**మోమిన్ పేట్ జూన్ 1 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ఉద్యమకారుల పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడదని మోమిన్ పేట్ మండల బి ఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఉద్యమకారుడు అబ్దుల్ సమద్ పేర్కొన్నారు. 2001 వ సంవత్సరంలో కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం టిఆర్ఎస్ అనే పార్టీని ఏర్పాటు చేయడం జరిగింది. మోమిన్ పేట్ మండల కేంద్రనీకి చెందిన అబ్దుల్ సమద్ కెసిఆర్ పిలుపుమేరకు మండల శీలో టిఆర్ఎస్ పార్టీ మండల శాఖను ఏర్పాటు చేసి కెసిఆర్ గారు పిలుపు మేరకు అనేక కార్యక్రమాలను విజయవంతం చేయడం జరిగింది. అన్నారుఆ సందర్భంలో రైలు రోకో కార్యక్రమం, ప్రభుత్వ భవనాలపై తెలంగాణ రాష్ట్రం పేరుని రాయడం, జేఏసీతో పాటు మోమిన్ పేట్ నుండి వికారాబాద్ వరకు రాష్ట్రం కోసం పాదయాత్ర చేయడంలో కీలకపాత్ర వహించా రు , 2016 వరకు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుగా విధులు నిర్వహించడం జరిగింది. ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కార్యక్రమాలను సొంత ఖర్చులతో చేయడం జరిగింది, తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత 2014 నుండి 2016 వరకు తన బాధ్యతలని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. పార్టీ బలొ పేతానికి నిరంతరం నియోజవర్గంలోనే మంచి పేరు సంపాదించడం జరిగింది, అన్నారు బి ఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రంఅభివృద్ధి చెందుతుంది అన్నా రు అప్పటిమాజీ మంత్రివర్యులు కేటీఆర్ హరీష్ రావు సూచన మేరకు ఉద్యమంలో పని చేశామన్నారు రాబోయే ఎలక్షన్ లొ బి ఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేయడం ఖాయమన్నారు

## మొరంగ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



**మోమిన్ పెట్. జూన్ 1 (ప్రజా జ్యోతి ):** మోమిన్ పెట్ మేజర్ న్యూస్ జూన్(1) మండల పరిధిలోని మొ రంగపల్లి గ్రామంలో నక్క నరసింహులు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం స్థానిక సర్పంచ్ అరుణ బి చ్చయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మానేయ్య మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య తొ కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి గ్రామాలు అభివృద్ధి పథంలో ఉండడమే ప్రభుత్వ లక్ష్యంఅన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాణి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమారం బాబు ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీ సభ్యులు నాయకులు గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు

## యాలాల సహకార సంఘం చైర్మన్ గిరి దిశగా చెన్నారం అనిల్ కుమార్ గుప్తా





**యాలాల్ జూన్ 1 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టిలో పేరు పరిశీలన అనిల్ కుమార్ గుప్తా అంటేనే కాంగ్రెస్ పార్టీలో స్పెషల్ బ్రాండ్. అనిల్ కుమార్ గుప్తా కాకుండా ఎవరికి ఇచ్చిన ఒకే చెప్పే స్థితిలో లేని కాంగ్రెస్ శ్రేణులు

సహకార సంఘాలకు చైర్మన్ పదవులను నామినేటెడ్ చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రక్రియ కొనసాగుతోంది. ఎన్నికల ప్రక్రియఆలస్యం కావడంతో గతంలో ఉన్న చైర్మన్ లకే తిరిగి పదవి కట్టబెట్టింది. ఏది ఏమైనా రాష్ట్రప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలు లేకుండా నామినేటెడ్ పదవులను ఇవ్వాలని భావిస్తుంది. ఈ కసరత్తు దాదాపు పూర్తి అయింది. ఇందులో భాగంగానే రాష్ట్రంలో సహకార సంఘాల చైర్మన్ పదవులకు అర్హులైన నాయకులను ఎంపిక ప్రక్రియ ప్రారంభించారు. తాండూర్ నియోజకవర్గంలో పెద్దేము ల్, బషీరాబాద్, తాండూరు, యాలాల మండలాలకు సంబంధించిన చైర్మన్ స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేసే క్రియ దాదాపు పూర్తయింది. కొన్ని మండలాలలో సహకార సంఘం చైర్మన్ పదవికి తీవ్రమైన పోటీ నెలకొంది. యాలాల మండలంలో సహకార సంఘం చైర్మన్ పదవికి పోటీ లేకపోవడంతో చెన్నారం గ్రా మానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ గుప్తా పేరును పరిశీలనలో ఉంచారు. చెన్నారం అనిల్ కుమార్ గుప్తా గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి సహకార సంఘం చైర్మన్ గా పోటీ చేసి పదవి దక్కించుకో పోలేక పోయారు. కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేశారు. అనిల్ కుమార్ గుప్తాకు సభ్యుల మెజార్టీ లేకపోవడం తో బీజేపీ అభ్యర్థి తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా మెజార్టీ సభ్యులతో సహకార సంఘం చైర్మన్ పదవిని కైవసం చేసు కున్నారు. అప్పటినుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సహకార ఎన్నికల్లో విజయం సాధించలేకపోయారు. తిరిగి రెండవసారి కూడా సిద్రాల శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నుండి సహకార సంఘం చైర్మన్ పదవిని కైవసం చేసుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న చైర్మన్ కూడా బిఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన అభ్యర్థి సురేందర్ రెడ్డి చైర్మన్ పదవిని కైవాసం చేసుకున్నారు. శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటినుండి సహకార సంఘం చైర్మన్ పదవి కోసం ఆరాటపడుతున్న చెన్నారం అనిల్ కుమార్ గుప్తాను చైర్మన్ పదవికి ఎంపికలో స్థానిక ఎమ్మెల్యే సుముఖత చూపినట్లు తెలుస్తోంది. తాండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొగులప్ప అనిల్ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తున్నారు. అనిల్ కుమార్ గుప్తా కాంగ్రెస్ పార్టీలో పార్టీ కార్యక్రమాలలో ఎప్పుడు రాఘవ కూడా చురుకుగా పాల్గొంటారని మండల కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు. అనిల్ కుమార్ గుప్తా పేరును ప్రస్తావనకు తేవడంతో కార్యకర్తల్లో సంతృప్తి మొదలైంది. పార్టీ కోసం తూతూ మంత్రంగా పనిచేసిన నాయ కులకు కార్యకర్తలకు పార్టీ గుర్తింపు, పదవులు ఇవ్వరాదని కార్యకర్తలు భా విస్తున్నారు.. అనిల్ కుమార్ గుప్తాకు సహకార సంఘం చైర్మన్ పదవి ఇస్తే కాంగ్రెస్ పార్టీ మరింత బలపడే అవకాశాలు ఉన్నాయని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ వికారాబాద్ జిల్లా కో ఆప్షన్ సభ్యులు అక్బర్ బావ మాజీ మండల అధ్యక్షుడు భీమప్ప మాజీ చెన్నారం సర్పంచ్ మల్లప్ప కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## పేద ప్రజలకు సేవ చేయాలనే స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేశా

-పసిబిడ్డలకు ప్రత్యేక కిట్లు

-పుట్టింటి ఆడపడుచులవలే గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు

-కేవి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కంజర్ల విజయలక్ష్మి

-తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు





**తాండూర్ జూన్ 1 ప్రజా జ్యోతి :-** గ్రామీణ పేద ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే తాను స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని కే వి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కంజర్ల విజయలక్ష్మి గుర్తు చేశారు. సోమవారం రోజు తాండూరు పట్టణం గంజి మార్కెట్ యార్డు వద్ద గల సమావేశ మందిరంలో జరిగిన ఉద్యమకారుల సమావేశానికి ఆమె ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యమకారులను సన్మానించి ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తాను రాజకీయాలకు అతీతంగా గ్రామీణ ప్రాంతాలలో సేవ చేయాలనే సంకల్పంతో స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ముఖ్యంగా పేద ప్రజలలో గర్భిణీ స్త్రీ గా ఉన్న మహిళ పుట్టింటి ఆడపడుచు వలే కెవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీమంతాలు నిర్వహించి వారికి తల్లిదండ్రుల వలే ఆదరిస్తామని చెప్పారు. అదేవిధంగా పుట్టిన ప్రతి బిడ్డకు ఫౌండేషన్ ద్వారా ఓ మంచి బహుమతిగా ఫౌండేషన్ కిట్టును అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పేద పిల్లల చదువు కోసం వారి బాగోగుల కోసం ఫౌండేషన్ అండగా ఉంటుందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్( తెలంగాణ రక్షణ సేన ) పార్టీ నాయకురాలు వీరమణి, హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, విద్యార్థి సంఘం నాయకులు శ్రీనివాస్, కె.వి ఫౌండేషన్ ప్రతినిధులు జగదీశ్, అనిల్, రాజ్ కుమార్ సింగ్,సభనాజ్, సల్మాన్, నందు,క్రాంతి, ఉద్యమకారులు తదితరులు ఉన్నారు.

## కేరెల్లిలో ఘనంగా ముగిసిన బాలవికాస్ వేసవి శిక్షణ శిబిరం

-130 మంది చిన్నారులకు సమగ్ర అభివృద్ధి





**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 01(ప్రజా జ్యోతి):** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి అనుగ్రహ ఆశీస్సులతో శ్రీ సత్యసాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం, కేరెల్లి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే బాలవికాస్ వేసవి శిక్షణ శిబిరం ఈ సంవత్సరం కూడా విజయవంతంగా పూర్తయ్యింది. ఏప్రిల్ 24, 2026న ప్రారంభమైన ఈ శిబిరం 35 రోజుల పాటు కొనసాగి మే 31, 2026న సాయంత్రం ఘనంగా ముగింపు సమావేశంతో ముగిసింది. ఈ శిబిరంలో దాదాపు 130 మంది బాలబాలికలు పాల్గొని గణితం బేసిక్స్, కంప్యూటర్ ప్రాథమికాలు, తెలుగు రచన, చందస్సు, స్పోకెన్ ఇంగ్లీష్, కాలిగ్రఫీ, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు వంటి విభిన్న అంశాలలో శిక్షణ పొందారు. శిబిరం చివరగా వివిధ క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.,ముగింపు కార్యక్రమంలో బాలవికాస్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. శిబిరంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర లిఖిత నామావళి సమన్వయకర్త జగన్నాథ రావు, శ్రీ సత్యసాయి సేవా సంస్థలు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ సింగ్ ఠాకూర్ హాజరయ్యారు. అదేవిధంగా శ్రీ సత్యసాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం కేరెల్లి అధ్యక్షులు రఘునందన్, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ , సమితి కన్వీనర్ రామకృష్ణారెడ్డి, తాండూర్ సమితి కన్వీనర్ వీరేశం , మాదారం సమితి కన్వీనర్ నాగరాజు , రంగాపూర్ సేవా కేంద్ర నిర్వాహకులు వెంకటరెడ్డి, కేరెల్లి మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఇదే కాకుండా వివిధ అంశాల్లో శిక్షణ అందించిన అధ్యాపకులు, వివిధ సమితుల పదాధికారులు, సేవాదళ్ సభ్యులు, గ్రామస్తులు, యువకులు, మహిళలు, పురుషులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ శిబిరం ద్వారా చిన్నారుల్లో విద్యా, సాంస్కృతిక, నైతిక విలువలు పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి

- చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డి

-ప్రజావాణిలో 14 ఫిర్యాదుల స్వీకరణ



**చేవెళ్ల జూన్ 01 (ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో ప్రజలు సమర్పించే ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆర్డీవో పార్థసింహారెడ్డి ఆదేశించారు. చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 14 ఫిర్యాదులు స్వీకరించారు. అందిన ఫిర్యాదుల్లో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 7, పింఛన్లకు సంబంధించినవి 5, డబుల్ బెడ్‌రూం ఇళ్లకు సంబంధించినది ఒకటి, పౌర సంబంధాల శాఖకు సంబంధించినది ఒకటి ఉన్నాయి. కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్డీవో సూచించారు. అలాగే పరిష్కారానికి సంబంధించిన వివరాలను ఫిర్యాదుదారులకు రాతపూర్వకంగా తెలియజేయాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి వేదికను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జులు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి మంగళవారం 2 జూన్ 2026 సంపుటి : 16 సంచిక : 307 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**జర్నలిస్టులను ప్రభుత్వ అధికారుల హెల్త్ స్కీంలో చేర్చాలి**

**వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి**

**ప్రయివేటు, కార్పొరేట్ సంస్థలో ఫీజు రాయితీ కల్పించాలి**

**---టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య**

**రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పలు అంశాలపై ఏకగ్రీవ తీర్మానం**



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 01 (ప్రజా జ్యోతి) హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు రంగారెడ్డి జిల్లా ఫ్యూచర్ సిటీలో ఇండ్ల జాగాలు ఇవ్వాలన్న అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆలోచన మంచి పరిణామని, అదే క్రమంలో ఈ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల వివరాలు కూడా సేకరించి ఫ్యూచర్ సిటీలో ఇండ్ల జాగాలు ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య ప్రభూత్వాన్ని కోరారు. సోమవారం టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం అబ్దులాపూర్ మెట్ మండల కేంద్రంలోని వి. వి బ్యాంకెట్‌హాలో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య, జిల్లా అధ్యక్ష?్నలు శేరిబాయి గణేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మైల సైదులు, కోశాధికారి శ్రీనివాస్ చారి, నేషనల్ కమిటీ సభ్యులు దేవేందర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్ష?్నలు గణేష్ అధ్యక్ష?త వహించారు. ఈ సందర్భంగా బసవ పున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల అక్రిడిటేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. ఫీల్డ్ జర్నలిస్టుల విషయంలో ఎలాంటి కొర్రిలు పెట్టకుండా కార్డులు ఇచ్చేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. హెల్త్ కార్డుల విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అధికారుల హెల్త్ స్కీం జాబితాలో జర్నలిస్టులను చేర్చాలన్నారు. ఇండ్ల జాగాల విషయంలో హైదరాబాద్ కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఫ్యూచర్ సిటీలో ఇచ్చేందుకు చేస్తున్న ఆలోచనలో భాగంగా ఈ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఫ్యూచర్ సిటీలో ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు జిల్లా జర్నలిస్టుల వివరాలు సేకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జరల్నిస్టుల పిల్లల ఫీజు రాయితీ విషయంలో ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ఖచ్చితంగా ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్స్‌లో రాయితీ ఇచ్చేలా జిల్లా కలెక్టర్లు, డీఈవోలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కలాల్ సుదర్శన్ గౌడ్, జిల్లా కార్యదర్శి వర్గం పి. వెంకటేశ్, మణికుమార్ , రఘునంధన్ గౌడ్, శ్రీనివాస్ , నర్సింహ్మా, రాజశేఖర్ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యాదగిరి, జిల్లా ప్రచార కార్యదర్శి నర్సింహ్మారెడ్డి, సోషల్ మీడియా కమిటీ కన్వీనర్ శివ కుమార్ గౌడ్ , జిల్లా కమిటీ సభ్యులు శ్రీశైలం, అంజి, నియోజకవర్గాల అధ్యక్ష?, కార్యదర్శులు యాదగిరి, రఘవేందర్ గౌడ్, రాజు, జైచందర్ , శంకర్, బుచ్చయ్య, జర్నలిస్టులు మల్లేష్, యాకుబ్ పాష, తదితరులు పాల్గొన్నారు.

## 'పనులన్నీ మాతోనే.. గుర్తింపు ఎక్కడ?'

- 15వ రోజుకు చేరిన వీవోఏల సమ్మె
- సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



**చేవెళ్ల జూన్01(ప్రజా జ్యోతి):**

గ్రామాల్లో ప్రభుత్వ పథకాల అమలు నుంచి మహిళా సంఘాల నిర్వహణ వరకు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న తమకు సరైన గుర్తింపు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 15వ రోజుకు చేరుకుంది. చేవెళ్ల పట్టణంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయం ఎదుట కొనసాగుతున్న ఆందోళనలో వీవోఏలు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీవోఏ సుజాత మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకు రుణాలు, శ్రీనిధి రుణాలు, 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమం, ఇందిరమ్మ ఇళ్ల సర్వే తదితర పనుల్లో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ తమ సేవలకు తగిన గుర్తింపు లభించడం లేదన్నారు. సమ్మె 15 రోజులకు చేరినా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి వీవోఏకు నెలకు రూ.20 వేల కనీస వేతనం చెల్లించాలని, రూ.20 లక్షల ఆరోగ్య బీమా వర్తింపజేయాలని, అర్హులైన వీవోఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎ.ప్రమీల, మండల సలహాదారు చంద్రశేఖర్‌తో పాటు స్వప్న, అనిత, పద్మ, జ్యోతి, మాధవి, లలిత, అమృత, సుమలత, కవిత, మమత, ప్రేమలత, సుశీల, సాత్విక, అస్రా బేగం, నిర్మల, జంగయ్య, రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో 51 మంది రైతులకు స్ప్రింక్లర్ సెట్ల పంపిణీ

## సూక్ష్మ సాగునీటి పద్ధతులపై స్పీకర్ దృష్టి

**వికారాబాద్ ప్రతినిధి, జూన్01(ప్రజా జ్యోతి):**



వికారాబాద్ నియోజకవర్గంలోని రైతులకు మద్దతుగా తెలంగాణ సూక్ష్మ సాగునీటి ప్రాజెక్టు (టిజీఎంఐపి) కింద స్ప్రింక్లర్ సెట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. వికారాబాద్ మండలంలోని గొట్టిముకుల గ్రామంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన 51 మంది రైతులకు స్ప్రింక్లర్ సెట్లను పంపిణీ చేశారు. రైతులు నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలంటే సూక్ష్మ సాగునీటి పద్ధతులు కీలకమని స్పీకర్ పేర్కొన్నారు. స్ప్రింక్లర్, డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక పద్ధతులను అవలంబించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రుంగ్టా, ఈపీసీ, కొఠారి సంస్థల ఆధ్వర్యంలో స్ప్రింక్లర్ సెట్ల పంపిణీ జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి ఎం.ఏ. సత్తార్, ఉద్యాన శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఆర్టీవోగా మందడి సురేష్ రెడ్డి

**ఉప్పల్, జూన్ 1, ప్రజా జ్యోతి :**

ఉప్పల్ ఆర్టీవో కార్యాలయంలో నూతన ఆర్టీవో గా మందాడి సురేష్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు, గతంలో ఉప్పల్ ఇన్చార్జి ఆర్టీవో గా రఘునందన్ గౌడ్ వ్యవహరించారు ప్రస్తుతము ఖైరతాబాద్ నుండి ఉప్పల్ కి వచ్చిన మందడి సురేష్ రెడ్డి ఉప్పల్ ఆర్టీవో గా పదవి బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా ఉప్పల్ ఆర్టీవో సిబ్బంది శు భాకాంక్షలు తెలియజేశారు





## కనకమామిడిలో అక్రమ మైనింగ్‌పై

# ప్రజావాణిలో ఫిర్యాదు

**నేషనల్ హైవే పేరుతో కొండలను కొల్లగొడుతున్న మైనింగ్ మాఫియా?**

**వంద మీటర్ల లోతుకు తవ్వకాలపై గ్రామస్తుల తీవ్ర ఆందోళన**

**అనుమతులు చూపకుండా తప్పించుకుంటున్న మైనింగ్ సంస్థపై ఆరోపణలు**

**పేదల ఇండ్ల పట్టాల ప్రాంతంలోనూ కొనసాగుతున్న తవ్వకాలు**

**అక్రమ మైనింగ్ ఆపకపోతే భారీ ఆందోళనలు: రైతు కూలీ సంఘం హెచ్చరిక**



## మొయినాబాద్ ఎంపీడీవోగా హిమబిందు బాధ్యతలు

**అభివృద్ధి కార్యక్రమాలకు వేగం పెంచుతామని నూతన ఎంపీడీవో హామీ**



**మొయినాబాద్, జూన్ 1 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండలానికి నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా హిమబిందు నియమితులయ్యారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆమె మొయినాబాద్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని అధికారులు, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం హిమబిందు మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు పారదర్శకంగా చేరేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామ పంచాయతీలు, వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పెండింగ్ పనులను వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. మండల ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సహకారంతో మొయినాబాద్ మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటానని హిమబిందు తెలిపారు. స్థానిక ప్రజలు ఆమె నియామకాన్ని స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## నానమ్మ హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించారు


**-మానవ హక్కుల కమిషన్‌కు మనవడి ఫిర్యాదు**



**హైదరాబాద్, జూన్ 01 (ప్రజా జ్యోతి) :** తన నానమ్మను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా మంథిని మండలం పోతారం గ్రామానికి చెందిన జనగరి మొండి రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం తన నానమ్మ జునగారి పార్వతికి చెందిన ఎకరం భూమిని కాజేయాలనే ఉద్దేశంతో కుటుంబ సభ్యులే కుట్ర పన్నారని ఆరోపించారు. ఆస్తి వివాదానికి సంబంధించి కోర్టులో వాస్తవాలు వెల్లడించే అవకాశం ఉండటంతో 2025 ఆగస్టు 17న పార్వతిని హత్య చేసి, అనంతరం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించారని ఆరోపించారు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. కేసు దర్యాప్తును తప్పుదారి పట్టించారంటూ ఎస్ఐ రమేష్, ఆసుపత్రికి చెందిన శంకర్, జాగిరి సదానందం పేర్లను కూడా ఫిర్యాదులో ప్రస్తావించారు. అలాగే బోగిరి భాస్కర్ భార్య స్వరూప, బోగిరి వెంకన్న భార్య స్వప్న, బోగిరి రాజమ్మ, దాసరి వెంకటస్వామి తదితరులను అనుమానితులుగా పేర్కొన్నారు. తమకు వారి నుంచి ప్రాణహాని ఉందని, తక్షణ రక్షణ కల్పించడంతో పాటు ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను జనగరి మొండి కోరారు.

## ఉద్యోగుల నుంచి ఈహెచ్ఎస్ చందా వసూలు నిలిపివేయాలి

**- తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల స్టేట్ జేఏసీ**



**హైదరాబాద్, జూన్ 01 (ప్రజా జ్యోతి) :** ఈహెచ్ఎస్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల నుంచి 1.5 శాతం చందా వసూలు చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల స్టేట్ జాయింట్ స్ట్రగుల్ కమిటీ(జేఏసీ) చైర్మన్ తిరుగతం ప్రభాకర్, కన్వీనర్ సయ్యద్ షౌకత్ అలీ, కో-కన్వీనర్లు ఎస్.దేవేందర్, బత్తుల మురళీధర్ గౌడ్, టి.హరికిషన్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన జేఏసీ రాష్ట్ర సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లలో మెజారిటీ ఈహెచ్ఎస్ చందాకు వ్యతిరేకంగా ఉన్నారని పేర్కొన్నారు. పూర్తి స్థాయి చర్చ లేకుండానే ఉద్యోగుల వాటాగా 1.5 శాతం చందా మినహాయింపు నిర్ణయం తీసుకోవడం ప్రభుత్వ పొరపాటని విమర్శించారు. 2006లో ఏర్పాటైన తెలంగాణ జాయింట్ స్ట్రగుల్ కమిటీని పునరుద్ధరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. త్వరలో అన్ని భావసారూప్య సంఘాలతో చర్చించి విస్తృత కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈహెచ్ఎస్ అమలుపై ప్రభుత్వం తొందరపాటు వైఖరి అవలంబించవద్దని, ఉద్యోగుల మనోభావాలను గౌరవించి చందా మినహాయింపు నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## నిరుపేదలందరికీ గూడు కల్పించడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యం



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 01(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలోని గూడు లేని ప్రతి నిరుపేదకు సొంతింటి కల సాకారం చేసేందుకు తెలంగాణ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని అబ్దుల్లాపూర్మెట్ మండలం చిన్న రావిరాల గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్ అన్నారు. సోమవారం చిన్న రావిరాల గ్రామపంచాయతీ పరిధిలో ని విశ్వశాంతి కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతున్నారన్నారు. ఆర్థిక భారంతో ఇంటి అద్దె చెల్లించలేక దీనస్థితిలో ఉండి ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న నిరుపేదల పరిస్థితులను గుర్తించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దశలవారీగా నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను పంపిణీ చేస్తుందన్నారు. ఈ పథకం అమలుతో నిరుపేదల కళ్ళలో ఆనంద భాష్పాలు కనిపిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సద్దిపల్లి శిరీష శంకర్ రెడ్డి, వార్డు సభ్యులు బండారి అనిత, ఆకిటి రామకృష్ణారెడ్డి, అభవతి బాలయ్య, రాపోలు మల్లేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొమురెల్లి రేణుక, కడవేరు శ్రీనివాసరావు, గండికోట శారద అశోక్, గ్రామ కార్యదర్శి సునీత,గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చలో కలెక్టరేట్

**సిద్దాపూర్ కు విచ్చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి గొంగళితో స్వాగతం**

**పలికిన మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ**



**కొత్తూర్ జూన్ 01 (ప్రజా జ్యోతి):** సిద్ధాపూర్ లో డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్ర రెడ్డికి కొత్తూరు మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ గొంగళితో సన్మానించి స్వాగతం పలికారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

**- కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్**

**- ఇంటి ఆడపడుచులకు సారె అందజేసిన సుదర్శన్ గౌడ్**

**- మున్సిపాలిటీలో 4 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవం**





**కొత్తూర్ జూన్ 01(ప్రజా జ్యోతి):** పేద ప్రజలకు సొంత ఇంటి నిర్మాణం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారానే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలో కొత్తూరు, కుమ్మరిగూడ రోడ్, స్టేషన్ తిమ్మాపూర్ లో నాలుగు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు. నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్,మాజీ సర్పంచ్ సీనియర్ నాయకుడు, ఏనుగు జనార్దన్ రెడ్డి,మాజీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, మండల్ యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిల్కమారి నరసింహా,పాశం కృష్ణ,నరసింహ గౌడ్,కుమ్మరి సురేష్,గని బాయ్, తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న కోహెడ రైతులకు నష్టపరిహారం అందించాలి

**- బాధిత రైతులు,బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**





**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 01(ప్రజాజ్యోతి)** కోహెడ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 167/1 లో అంతర్జాతీయ సమీకృత మార్కెట్ ఏర్పాటు చేస్తున్న క్రమంలో దశాబ్దాల కాలంగా భూములను నమ్ముకొని సాగు చేసుకుంటున్న రైతులకు న్యాయం చేసిన తర్వాతనే మార్కెట్ శంకుస్థాపన పనులు మొదలు పెట్టాలని బాధిత రైతు కుటుంబాలు,జేఏసీ, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కందాల బల్ దేవ్ రెడ్డి సభాధ్యక్షత వహించగా కోహెడ గ్రామంలో భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు కొత్త అశోక్ గౌడ్ మాట్లాడుతూ కోహెడ గ్రామానికి ఫ్రూట్ మార్కెట్ రావడం అదృష్టమని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అంటున్నారని, ఇది అదృష్టమా లేక దురదృష్టమా దానివల్ల కోహెడ గ్రామ ప్రజలకు ఒరిగేదేమీ ఉండదని లారీలు డీసీఎం లు వస్తాయని లోడ్లు తీసుకొని వెళ్తాయని ఎద్దేవా చేశారు. ఇదే ప్రాంతంలో ఒక సాఫ్ట్వేర్ కంపెనీ ఒక పరిశ్రమను ఏర్పాటు చేస్తే పరిసర గ్రామాల ప్రజలకు ఉద్యోగాలు ఉపాధి లభించేవన్నారు. సత్తెమ్మ అనే ఒక వృద్ధ రైతు భూమిని చదును చేస్తున్న జెసిబి కింద కూర్చొని పనులను ఆపివేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. భూమికి భూమి ఇవ్వాలని లేని పక్షంలో హెచ్ఎండిఏ లేఔట్ లో గతంలో ఇచ్చిన మాదిరిగా ఎకరాకు 600 గజాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తుర్కయంజాల్ మున్సిపాలిటీ 53,56 డివిజన్ ల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు తమ పూర్తి మద్దతు అన్నివేళలా ఉంటుందన్నారు. ఈ క్రమంలో మమ్మల్ని కూడా పోలీసులు అరెస్టు చేయడం జరిగిందన్నారు. త్వరలో బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు,లేదా ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి మార్కెట్ నిర్మాణం చేపడుతున్న ప్రదేశానికి చేరుకొని రైతులకు మద్దతుగా మాట్లాడడం జరుగుతుందన్నారు. దీంతో ఈరోజు కోహెడ గ్రామానికి పరిమితమైన సమస్య రాష్ట్ర వ్యాప్తం అవుతుందన్నారు. పోలీసు కేసులకు తాను భయపడే రకం కాదని ఇప్పటికే తనపై ఐదు కేసులు ఉన్నాయని, కాకపోతే మరో కేసు వస్తుందన్నారు. శంకుస్థాపన చేయగానే పండగ కాదని,ప్రభుత్వం మెడలు వంచి రైతులకు న్యాయం చేస్తామన్నారు. రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని,వారు మార్కెట్ కడతారనుకోవడం భ్రమే అవుతుంది అన్నారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా కల్లాలలో నీళ్లు పారుతుంటే వడ్లు తీసుకునే సోయి ప్రభుత్వానికి లేదన్నారు. చేతిలో మైక్ ఉంటే ప్రతి గింజ మేమే కొంటామని ప్రగల్భాలు పలుకుతారని, మరి కొనండి అంటే బిజెపి వాళ్ళే కొనాలంటారు.రైతు వ్యతిరేకి కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని, స్వాధీనం చేసుకుంటున్న భూములు అన్నింటిని తిరిగి రైతులకే అప్పచెబుతామన్నారు. రైతుల పోరాటం కోహెడకే పరిమితమైతే న్యాయం జరగదని, రాష్ట్రస్థాయిలోకి వెళితేనే మీ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. అనంతరం బిజెపి సీనియర్ నాయకులు కందాల బల్దేవ్ రెడ్డి మాట్లాడుతూ భూమి ఇవ్వడానికి నిరాకరించే రైతులకు భూమికి భూమి ఇవ్వాలి,భూమి ఇచ్చేందుకు అంగీకరించి రైతు బుడ్డ ఆగమయ్య కుటుంబానికి ఎకరాకు 600 గజాల చొప్పున 2,400 గజాల స్థలం ఇవ్వాలని,సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనకు ముందే పై డిమాండ్లను నెరవేర్చి జీవోను తీసుకురావాలని డిమాండ్ చేశారు,గత నెల 25న రైతులందరూ ఏకమై పోరాటం చేసి జెసిబిలను వెనక్కి పంపించారని,అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ పోరాటాన్ని కొనసాగించాలని అందుకు కోహెడ జేఏసీ రైతులందరికీ అండగా ఉంటుందన్నారు,నిన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తార కన్వెన్షన్ లో కోట్ల రూపాయలు వెనుకేసుకోవడానికి సమావేశం పెట్టుకున్నారని, అందుకు వారికి అనుమతులు ఉంటాయన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగే వరకూ తమ పోరాటం ఆగదన్నారు. అనంతరం సమావేశం కేంద్రం నుండి కోహెడ చౌరస్తా వరకు ర్యాలీగా బయలుదేరి వెళ్లి కందాల బల్దేవ్ రెడ్డి ఆధ్వర్యంలో భూములు కోల్పోతున్న రైతులకు భూములు ఇప్పించాలంటూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.సి,ఎస్ వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు పంది సతీష్, బీఎస్పీ కేంద్ర అధ్యక్షుడు అంగత్ కుమార్, సీనియర్ నాయకులు వద్దేపల్లి పాపయ్య గౌడ్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, రాష్ట్ర యువమోర్చా నాయకులు కార్తీక్ గౌడ్,మల్లెల ప్రేమ్ సాయి, కొలను రవీందర్ రెడ్డి, బొమ్మిడిశెట్టి బిక్షపతి, యూసఫ్ రెడ్డి, రైతులు సాదు కృష్ణ, సాదు శివ, దూస శివ, దూస హంసమ్మ, ఆగమయ్య, పంది శ్రీరాములు, పంది అశోక్,బిజెపి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదవారికి సొంతిల్లు కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్రవ్యాప్తంగా లక్ష గృహప్రవేశాలు కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు**

**- అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు**

**- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- శంషాబాద్ మండలం నర్కుడలో ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశాలు**

**- ఇందిరమ్మ ఇండ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**







**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 01 (ప్రజా జ్యోతి) :** పేదవారికి సొంతిల్లు కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహాల ప్రవేశాల ఉత్సవం సోమవారం శంషాబాద్ మండలంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిర మహిళలను నర్కుడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్, ఎంపీడీవో మున్నితో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ నూతన గృహాలను ప్రారంభించారు. నూతన గృహప్రవేశాలలో తమకు సొంతింటి కల నెరవేర్చినందుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి లబ్ధిదారులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారన్నారు. ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా రాష్ట్రంలోని లబ్ధిదారులు అందరికీ అందించడం జరుగుతుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష గృహప్రవేశాలు కల్పించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. అందులో భాగంగా రంగారెడ్డి జిల్లాలో 3,114 ఇండ్లను లబ్ధిదారులకు అందించడం ఎంతో సంతోషకరం అన్నారు. శంషాబాద్ మండలంలోని సోమవారం 33 నూతన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేయడం జరిగిందన్నారు. శంషాబాద్ మండలంలో ఇప్పటివరకు 184 ఇందిరమ్మ గృహాలు నిర్మాణం పూర్తయ్యాయని, ఇంకా 415 ఇందిరమ్మ గృహాలు బేస్మెంట్ దశలో ఉన్నాయన్నారు. ఇండ్ల స్థలాలు లేని పేదవారికి సైతం ప్రభుత్వ స్థలాలలో ఇందిరమ్మ ఇండ్లకు స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందించారని అతి త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు అందిస్తామన్నారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల గౌరవాన్ని అందించడమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుంది అన్నారు. ఇంకా మండలంలో ఇందిరమ్మ ఇండ్లు రాని అర్హులైన లబ్ధిదారులకు రెండో విడతలో ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరుగుతుందని ఎవరు అధైర్యపడుద్దన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎంపీఓ రమేష్ గౌడ్,పంచాయతి కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, నాయకులు గణేష్ గుప్తా, దూడల వెంకటేష్ గౌడ్, దవణాకర్ గౌడ్,దండు ఇస్తారి, రమేష్ యాదవ్, శివాజీ, శ్రీనివాస్, శేఖర్ ముదిరాజ్, నీళ్ల శ్రీధర్ గౌడ్, ప్రభు సాగర్, ముద్దం మల్లారెడ్డి, ప్రభాకర్, తోట రాములు,కుమార్ గౌడ్,గణేష్, విష్ణు,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకా తిరుమల కాలనీ పార్కు గేటు వివాదంపై అభిప్రాయాలు విన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ ఫేజ్-2లోని ద్వారకా తిరుమల కాలనీలో పార్కు గేటు కొనసాగింపుపై నెలకొన్న వివాదాన్ని పరిశీలించేందుకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కాలనీలో పర్యటించారు. గేటు వల్ల వర్షపు నీటి సమస్య, పరిశుభ్రత, భద్రతకు ప్రయోజనం ఉంటుందని ఒక వర్గం కోరగా, గేటు కారణంగా అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయని మరో వర్గం గోడ నిర్మించాలని విజ్ఞప్తి చేసింది. ఇరువర్గాల అభిప్రాయాలను విన్న ఎమ్మెల్యే, పరస్పర విభేదాలకు తావివ్వొద్దని సూచించి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించి అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి.!

- రంగారెడ్డిజిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి
- అర్జీలను పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి
- సంబంధిత అధికారులకు ఆదేశాలు: జిల్లా కలెక్టర్

**ఇబ్రహీంపట్నం జూన్ 1 ప్రజాజ్యోతి:** ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, పెండింగులో పెట్టవద్దని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 129 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో




నిర్లక్ష్యం ప్రదర్శించరాదని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు చెందిన (28) దరఖాస్తులు, ఇతర శాఖలకు చెందిన (101) దరఖాస్తులు, మొత్తం (129 ) దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జూన్ 2 నుండి జూన్ 12 వరకు నిర్వహించనున్న "పర్యావరణ పరిరక్షణ మరియు అటవీ అవగాహన వారోత్సవాలను" విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది నిర్ణీత సమయానికి హాజరై తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు. "ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ఒక సమర్థవంతమైన వేదిక. ప్రజల వినతులపై అధికారులు స్పందనాత్మకంగా వ్యవహరించి త్వరితగతిన పరిష్కారం చూపాలి. అదే విధంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం, పర్యావరణ పరిరక్షణ వారోత్సవాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి" అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి (రెవెన్యూ), కిరణ్మయి (లోకల్ బాడీస్), వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యోగులకు ఆరోగ్య భద్రత వేతనాలు సమస్యలు పరిష్కరించాలి

-పెండింగ్ సమస్యలు ఈ హెచ్ సి టి అమలపై విధివిధానాలను ప్రకటించాలి ఎమ్మెల్సీ మల్క కొమరయ్య
- 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**శేరిలింగంపల్లి,జూన్ 01 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆరోగ్య భద్రత, వేతనాలు, పెండింగ్ సమస్యలు మరియు ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్ అమలుపై ప్రభుత్వం స్పష్టమైన విధానాలు ప్రకటించి నెలకొన్న సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
ఈ హెచ్ సి టి అమలు పేరుతో ఉద్యోగులు, ఉపాధ్యాయులపై అదనపు భారం మోపకూడదని,పూర్తి స్థాయి మార్గదర్శకాలు విడుదల చేసిన అనంతరమే అమలు ప్రక్రియ చేపట్టాలని కోరారు.ముఖ్యంగా పీఆర్సీ అమలు చేసిన తర్వాత మాత్రమే




ఉద్యోగుల వాటాను వసూలు చేయాలని,అప్పటివరకు ప్రభుత్వమే ఆ భారం భరించాలని సూచించారు.మోడల్ స్కూల్స్, కేజీబీవీలు,ఎస్ఎస్ఏ,యూఆర్ఎస్, గిరిజన ఆశ్రమ పాఠశాలలు,గురుకుల సంస్థల్లో పనిచేస్తున్న శాశ్వత, తాత్కాలిక ఉపాధ్యాయులు,సిబ్బందికి కూడా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఆయన కోరారు.వారి వేతన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వాటా చెల్లించాలని అన్నారు.ఈ హెచ్ సి టి ద్వారా సమకూరే నిధులను ఇతర శాఖలకు మళ్లించకుండా ఆరోగ్య సేవలకే వినియోగిస్తామని ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ మ్యాచింగ్ గ్రాంట్ అమలులో జాప్యం కారణంగా ఉద్యోగుల్లో అనుమానాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం, ఓపీ సేవలు అందుబాటులో ఉండేలా పారదర్శక ఆన్‌లైన్ విధానం అమలు చేయాలని కోరారు. ముందస్తుగా ఎంపిక చేసిన ఆసుపత్రుల జాబితాను విడుదల చేయడంతో పాటు అత్యవసర వైద్య సేవల కోసం ప్రత్యేక అంబులెన్స్, టోల్ ఫ్రీ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఈ మీడియా సమావేశంలో తపస్ రాష్ట్ర అధ్యక్షులు వడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పెంటయ్య, ఆర్గనైజేషన్ కార్యదర్శి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# 18 కిలోల గంజాయిని పట్టించిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్ కండక్టర్‌కు నగదు ప్రోత్సాహం

- అందజేసిన కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్

**శేరిలింగంపల్లి, జూన్ 01 (ప్రజాజ్యోతి):** ప్రజల సహకారంతో నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని మరోసారి రుజువైంది. 30-05-2026 తేదీన రాత్రి సుమారు 8:00 గంటల సమయంలో హైదరాబాద్‌లోని మియాపూర్ మెట్రో స్టేషన్ సమీపంలో ఆరుగురు వ్యక్తులు ఔరంగాబాద్‌కు వెళ్తున్నట్లు చెబుతూ షిర్డీకి వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఒక లగేజీ బ్యాగ్‌ను ఎక్కించేందుకు ప్రయత్నించారు. అయితే ఆ బ్యాగ్‌పై అనుమానం వచ్చిన బస్సు కండక్టర్ శ్రీకాంత్ అందులో ఉన్న వస్తువుల గురించి వారిని ప్రశ్నించగా, వారు సరైన సమాధానం చెప్పకుండా అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో అప్రమత్తమైన శ్రీకాంత్ వెంటనే ఆ లగేజీ బ్యాగ్‌ను మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి బ్యాగ్‌ను పరిశీలించగా అందులో సుమారు 18



కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న గంజాయి మార్కెట్ విలువ సుమారు రూ.20 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈ ఘటనపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గంజాయిని రవాణా చేస్తున్న పరారీలో ఉన్న ఆరుగురు వ్యక్తులను గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.సమాజ భద్రత పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి భారీ మొత్తంలో గంజాయి పట్టుబడేందుకు సహకరించిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్




కండక్టర్ శ్రీకాంత్ను కుకట్‌పల్లి డీసీపీ శ్రీమతి రితిరాజ్ శాలువాతో సత్కరించి నగదు ప్రోత్సాహకాన్ని అందజేసి అభినందించారు. ప్రజలు కూడా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆమె సూచించారు.

## డ్రైనేజీ సిల్ట్ సమస్యలపై గౌతమ్ నగర్ లో మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పర్యటన



**బాలానగర్, జూన్ 01 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో డ్రైనేజీల నుండి తీసిన సిల్టు 15 రోజులుగా తొలగించకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దుర్వాసన, దోమల బెడదతో కాలనీవాసులు అవస్థలు పడ్డారు. ఈ సమస్యను స్థానికులు సోమవారం మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కు వాట్సాప్ ద్వారా తెలియజేశారు. విషయం తెలుసుకున్న వెంటనే సతీష్ గౌడ్ గౌతమ్ నగర్ లో పర్యటించారు. అనంతరం వాటర్ వర్క్స్ అధికారి హిమజతో ఫోన్ లో మాట్లాడి, వెంటనే సిల్టు కుప్పలు, మట్టి కుప్పలు తొలగించాలని కోరారు. అధికారులు వెంటనే స్పందించి జేసీబీ సహాయంతో సిల్టు, మట్టి కుప్పలను తొలగించారు. సమస్యను తక్షణమే పరిష్కరించిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై త్వరితగతిన స్పందించిన అధికారులకు కూడా కాలనీవాసులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ నివాసితులు, నాయకులు శశి, వేణు, ఎల్లయ్యా గౌడ్, సురేందర్, శేఖర్, శ్రీనివాస్, శ్రవణ్ గుప్తా, బాలమణి పాల్గొన్నారు

## గోపన్ పల్లి లో నీటి సమస్య పరిష్కరించిన అధికారులు

-నీటి వాలును ప్రారంభించిన హరి శంకర్ యాదవ్

**శేరిలింగంపల్లి,జూన్ 01 (ప్రజాజ్యోతి):** నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి వికార్ సెక్షన్‌లో గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న నీటి సమస్యను అధికారులు పూర్తిగా పరిష్కరించారు. సమస్య పరిష్కారమైన అనంతరం సోమవారం నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాగం హరి శంకర్ యాదవ్ స్వయంగా వాటర్ వాల్వ్‌ను ప్రారంభించి నీటి సరఫరాను విడుదల చేశారు.




అనంతరం శంకరి రాజు ముదిరాజ్, రాణి,రమేష్,శ్రీకాంత్,బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రతి ఇంటికి నీరు సక్రమంగా అందుతుందా లేదా అని పరిశీలించారు.నాలుగేళ్లుగా నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలకు ఇప్పుడు సమస్య పూర్తిగా పరిష్కారం కావడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాగం హరి శంకర్ యాదవ్ ని శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న శంకరి రాజు ముదిరాజ్, రాణి, రమేష్,శ్రీకాంత్,బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## బాలమ్మ మృతికి నివాళులర్పించిన మల్లికార్జున్ యాదవ్

**బోయిన్ పల్లి, జూన్ 01.(ప్రజా జ్యోతి):** హస్మత్‌పేట్ దుబాయ్ గేట్ నివాసి నరసింహ మాతృమూర్తి బాలమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న ఓల్డ్



బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తనయుడు, యువ నాయకుడు మల్లికార్జున్ యాదవ్ సోమవారం ఉదయం వారి నివాసానికి వెళ్లి బాలమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.బాలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రాములన్న, అశోక్, గురు, యాదగిరి తదితరులు పాల్గొని బాలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.
మొహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్‌కు జన్మదిన శుభాకాంక్షలు

## .శాలువాతో సన్మానించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్ పల్లి, జూన్ 01.(ప్రజా జ్యోతి):** హస్మత్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త మొహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఇస్మాయిల్ ఖాన్‌ను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధికి ఇస్మాయిల్ ఖాన్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ జనరల్ సెక్రటరీ హరినాథ్, బుర్రి యాదగిరి, శ్యాంసుందర్, శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ రహీం, సులేమాన్, సమీర్, మహబూబ్ తదితరులు పాల్గొని ఇస్మాయిల్ ఖాన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయం

- సర్పంచ్ మస్కు అనిత శరణంను ప్రశంసించిన ఎమ్మెల్యే
- యాచారం గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే పెద్దపీట



**యాచారం, జూన్ 01 (ప్రజాజ్యోతి):** గ్రామాభివృద్ధి ఆవశ్యకతకు కావలసిన మౌలిక వసతుల్ని ఎప్పటికప్పుడు గుర్తిస్తూ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్న యాచారం సర్పంచ్ మస్కు అనిత శరణంను ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అభినందించారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని యాచారం సర్పంచ్ కలిసి గ్రామ అభివృద్ధి పనులను మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే.. మొగుల్లవంపు రోడ్డు నిర్మాణం, పైప్‌లైన్ మరమ్మతులు, యూజీడీ నిర్మాణ పనులతో పాటు గ్రామానికి సరిపడా మిషన్ భగీరథ నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. యాచారంలో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడారని చెప్పారు. అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఎమ్మెల్యే రూ. రెండు కోట్లకు పైగా నిధులు మంజూరు చేశారని సర్పంచ్ చెప్పారు. గ్రామాభివృద్ధికి పెద్ద పీట వేస్తూ నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఆడబిడ్డలకు ఉచిత చీరల పంపిణీ

. జూన్ 2న బోయిన్‌పల్లి కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌లో కార్యక్రమం

**బోయిన్ పల్లి, జూన్ 01.(ప్రజా జ్యోతి):** మహిళల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఆడబిడ్డలకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం జూన్ 2న సాయంత్రం 4:30 గంటలకు బోయిన్‌పల్లి కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా మీడియా మిత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ పిలుపునిచ్చారు.మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.



## ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

పారిశుధ్య సిబ్బందికి గ్లౌజులు, మాస్కులు పంపిణీ

**యాచారం, జూన్ 01 (ప్రజాజ్యోతి):** సర్పంచ్ దేరంగుల శంకర్ ఆధ్వర్యంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు పల్లపు నరేష్ ఇతరులు గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బందికి గ్లౌజులు, మాస్కులు పంపిణీ చేశారు. అనంతరం ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.



గ్రామాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 15వ ఫైనాన్స్ నిధులు రూ. 11 లక్షల పైచిలుకు నిధులు కేటాయించినందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో అభివృద్ధి పనుల కోసం ఈ నిధులు దోహదపడనున్నాయని అన్నారు. పరిసరాల పరిశుభ్రతకై నిత్యం పాటుపడుతున్న పారిశుధ్య కార్మికులకు గ్లౌజులు, మాస్కులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు పల్లపు రవీందర్, శ్రీకాంత్ బూత్ అధ్యక్షులు, వార్డు సభ్యులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంచుకోండి

- దోస్త్ వెబ్ ఆప్షన్లలో చేవెళ్ల జీడీసీకి ప్రాధాన్యం ఇవ్వండి
- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత






**చేవెళ్ల, జూన్ 01(ప్రజా జ్యోతి):** ఉన్నత విద్యతో పాటు నాణ్యమైన బోధన, అనుభవజ్ఞులైన అధ్యాపకుల సేవలు, మెరుగైన విద్యా వాతావరణం పొందాలనుకునే విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ఎంపిక చేసుకోవాలని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత పిలుపునిచ్చారు. 2026-27 విద్యా సంవత్సరానికి ప్రథమ సంవత్సరం డిగ్రీ ప్రవేశాలు దోస్ట్-2026 వెబ్ పోర్టల్ ద్వారా కొనసాగుతున్న నేపథ్యంలో ఆమె ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు తప్పనిసరిగా దోస్ట్ పోర్టల్‌లో నమోదు చేసుకుని వెబ్ ఆప్షన్లు నమోదు చేయాలని సూచించారు. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ (లైఫ్ సైన్సెస్), బీఎస్సీ (ఫిజికల్ సైన్సెస్) కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు తమ అభిరుచికి అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకొని దోస్ట్ వెబ్ ఆప్షన్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చేవెళ్ల (కళాశాల కోడ్--2041)కు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. నిర్ణీత గడువులోపు నమోదు, వెబ్ ఆప్షన్ల ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం కళాశాల అధికారులను, మీ సేవా కేంద్రాలను లేదా దోస్ట్ అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 94901 17490 నంబర్‌లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు

## సోమవారం ప్రజావాణి -- పౌరులతో ప్రత్యక్ష సమావేశం ఫిర్యాదుల పరిష్కారం




**శేరిలింగంపల్లి, జూన్ 01 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ ప్రతి వారం నిర్వహించే సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పౌరులు తమ సమస్యలు, సూచనలు అభ్యర్థనలను నేరుగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా పౌరులు



వివిధ శాఖల అధికారులతో ప్రత్యక్షంగా మాట్లాడి తమ సమస్యలకు పరిష్కారం కోరే అవకాశం కల్పించబడుతోంది. నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 60 ఫిర్యాదులు స్వీకరించబడి, సంబంధిత శాఖలకు అవసరమైన చర్యలు తీసుకోవడం కోసం నమోదు చేయబడ్డాయి. కార్యక్రమం సందర్భంగా పౌరులు టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్,ఎన్నికలు, అర్బన్ బయోడైవర్సిటీ, విద్యుత్,ప్రజా సౌకర్యాలు మరియు ఇతర పౌర సేవలకు సంబంధించిన అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు ప్రత్యేక ట్రాకింగ్ ఐడీ కేటాయించబడింది. దీని ద్వారా ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం ,సమర్థవంతమైన పర్యవేక్షణను నిర్ధారించనున్నారు.సంబంధిత శాఖలకు క్రింది సూచనలు జారీ చేయబడ్డాయి. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించాలి క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలి, పౌరుల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకోవాలి, చేపట్టిన చర్యలపై క్రమం తప్పకుండా పురోగతి వివరాలు అందించాలి పూర్తిస్థాయి పరిష్కారం జరిగే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలి, ఫిర్యాదుల పరిష్కారంలో క్షేత్రస్థాయి తనిఖీలు, శాఖల మధ్య సమన్వయం,వేగవంతమైన చర్యలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించబడింది. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పౌరుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ,ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా సమర్థవంతమైన సేవలందింపుకు కట్టుబడి ఉంది.మండే ప్రజావాణి కార్యక్రమం పౌరులు,పరిపాలన మధ్య ప్రత్యక్ష అనుసంధానానికి వేదికగా నిలుస్తూ,స్థానిక సమస్యలను గుర్తించడం,బాధ్యతాయుత పాలనను ప్రోత్సహించడం,ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

## ఘనంగా 'కాశ్మీర్ టూర్' ఆంగ్ల పుస్తకం ఆవిష్కరణ




**హైదరాబాద్, జూన్ 01 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ రచయిత డా.ద్యావనపల్లి సత్యనారాయణ రచించిన 'కాశ్మీర్ టూర్ : ఎసిన్షియల్స్ అండ్ ఎక్స్ పీరియన్సెస్' అనే ఆంగ్ల పుస్తకాన్ని సోమవారం హిమాయత్ నగర్ లోని నిలోఫర్ కేఫ్ లో జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రమన్ గౌడ్ తోకలసి దెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ ఛైర్మన్ మనికొండ వేదకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేదకుమార్ మాట్లాడుతూ తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలను వెలుగులోకి తెచ్చిన డా.ద్యావనపల్లి సత్యనారాయణ కాశ్మీర్ పర్యటన అనుభవాలను పుస్తక రూపంలో అందించడం అభినందనీయం అన్నారు. కార్పొరేటర్ మహాలక్ష్మి రమన్ గౌడ్ మాట్లాడుతూ రచయిత చరిత్ర, పర్యాటక రంగాల్లో చేసిన ప్రామాణిక రచనలు యువతకు ఉపయోగ పడతాయని అన్నారు. రచయిత డా.ద్యావనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాశ్మీర్ భూలోక స్వర్గమని, ప్రతి ఒక్కరూ జీవితంలో ఒక్కసారైనా సందర్శించాలని కోరారు. కార్యక్రమానికి ఆతిథ్యం ఇచ్చిన రవీందర్ తన 40వ జన్మదినాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సినీ గేయరచయిత చరణ్ అర్జున్, లెక్చరర్ ముత్తినేని సత్యం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు కట్టుదిట్టమైన భద్రత

. పరేడ్ గ్రౌండ్స్‌లో జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం
సీఎం ముఖ్య అతిథిగా హాజరు
. 6 వేల మందికి పైగా ఆహ్వానితులు

**బోయిన్ పల్లి, జూన్ 01.(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జూన్ 2న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.సుమారు 6 వేల మందికి పైగా ఆహ్వానితులు పాల్గొనే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమం సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నిర్వహణ కోసం మొత్తం 1,140 మంది పోలీసు సిబ్బందిని మోహరించారు. వీరిలో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, సిటీ సెక్యూరిటీ వింగ్, ఆర్మ్ రిజర్వ్ సిబ్బందితో పాటు టీజీఎస్పీ బలగాలు కూడా ఉన్నాయి. భద్రతా ఏర్పాట్లను ముగ్గురు డీసీపీలు, నలుగురు అదనపు డీసీపీలు, ఎనిమిది మంది ఏసీపీలు, 49 మంది ఇన్‌స్పెక్టర్లు, 88 మంది ఎస్ఐలు పర్యవేక్షించనున్నారు.అదనంగా ఆక్టోపస్ బృందాలు, ఎస్‌ఓటీ బృందాలు, ఇంటెలిజెన్స్ సిబ్బంది, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్లు, స్నిఫర్ డాగ్ స్క్వాడ్లు, ఐటీ మరియు కమాండ్ కంట్రోల్ బృందాలను వ్యూహాత్మక ప్రాంతాల్లో మోహరించి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.




ఆహ్వానితులు ఉదయం 7:30 గంటలలోపు తమకు కేటాయించిన స్థానాల్లో కూర్చోవాలని అధికారులు సూచించారు. పరేడ్ గ్రౌండ్స్‌లో మొత్తం 12 ప్రవేశ ద్వారాలు ఏర్పాటు చేయగా, పాస్‌ల కేటగిరీల ప్రకారం సంబంధిత గేట్ల ద్వారా మాత్రమే ప్రవేశానికి అనుమతి ఉంటుంది.మీడియా ప్రతినిధులు గేట్ నంబర్--4 ద్వారా ప్రవేశించాల్సి ఉంటుంది. ప్రవేశ ద్వారాల వద్ద యాంటీ సబోటాజ్ తనిఖీలు, మెటల్ డిటెక్టర్ల ద్వారా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన తర్వాతే లోనికి అనుమతిస్తారు.ఆహ్వానితులు తమ ఒరిజినల్ ఆహ్వాన పత్రం లేదా పాస్‌ను వెంట తీసుకురావాలని సూచించారు.అస్త్రాలు, పదునైన వస్తువులు, పేలుడు పదార్థాలు, డ్రోన్లు, లేజర్ లైట్లు, బాణాసంచా వంటి నిషేధిత వస్తువులను కార్యక్రమ ప్రాంగణంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు.వాహనాల పార్కింగ్ కోసం జింఖానా గ్రౌండ్, బైసన్ పోలో గ్రౌండ్, ఎంఈఎస్ చీఫ్ ఇంజినీర్ కార్యాలయ ప్రాంగణం, సెంటినరీ హైస్కూల్ సమీప ప్రాంతాలతో కలిపి ఐదు ప్రత్యేక పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఇక జూన్ 2న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరేడ్ గ్రౌండ్స్ వైపు వెళ్లే ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు అమల్లో ఉంటాయని పోలీసులు తెలిపారు. బేగంపేట, సికింద్రాబాద్, తిరుమలగిరి, బోయిన్‌పల్లి, ట్యాంక్‌బండ్ తదితర ప్రాంతాల నుంచి ప్రయాణించే ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని సూచించారు.కార్యక్రమం ముగిసే వరకు పరేడ్ గ్రౌండ్స్‌తో పాటు పరిసర ప్రాంతాలను 55 సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించనున్నట్లు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి వెల్లడించారు.

# పట్నంలో అక్రమ లేఔట్లతో చెరువుల ధ్వంసం.!

గొలుసు కట్టు చెరువులకు వెళ్లే నాళాలు ధ్వంసం
పట్నానికి తాగు సాగునీటికి ప్రధాన చెరువులు
నేడు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కాల్వలు కనుమరుగు
అక్రమ లేఔట్ల పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి.?
సిపిఐ మండల పార్టీ అధ్యక్షులు కావలి సురేష్

**ఇబ్రహీంపట్నం జూన్ 1 ప్రజాజ్యోతి:**దఇబ్రహీంపట్నానికి తాగు సాగునీటి వనరులకు ప్రధానంగా ఉన్న గొలుసు కట్టు చెరువులను, రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ లేఔట్లతో విధ్వంసానికి పాల్పడుతున్నారని కావలి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నంలో అక్రమ లేఅవుట్లతో బోంతపల్లికుంట - మొగుళ్ల కుంట- అతిమీయకుంట నుండి గోశాల వరకు ఉన్న సాగునీటి పరివాహక ప్రాంతాన్ని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ధ్వంసం చేస్తున్నారని, సిపిఐ నాయకులు కావలి సురేష్, ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. సిపిఐ మండల కమిటీ అధ్యక్షులు కావలి సురేష్ మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నంలో సాగునీటి- తాగునీటికి ప్రధాన వనరులుగా ఉన్న, బోంతపల్లి కుంట - మొగుళ్ళకుంట- అలిమీయ కుంట మీదుగా గొలుసుకట్టుగా గోశాల వరకు నీటి పరివాహక ప్రాంతంగా ఉన్నది. ఇబ్రహీంపట్నంలో సాగు, తాగు నీటికి ప్రధాన వనరు, నేడు నవభూమి రియల్ వ్యాపార సంస్థ బొంతపల్లి కుంటను, నీటి పరివాహక ప్రాంతంగా ఉన్నదాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ధ్వంసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వీటి పరిధిల మట్టి నింపడం, ప్లాంట్లు చేయడం, అస్త్రము నిర్మాణాలు చీయడం వంటి చర్చాలతో నీటి ప్రవాహానికి ఆటకం ఏర్పడుతుంది. భవిష్యత్ ఖం వరధలు, ముప్పు వంటి సమస్యలు తల్లెత్తి ప్రమాదం ఉంది. ప్రభుత్వ భూములు, కుంటలు, చెరువులు, కాల్వల పరిరక్షణకు విగాతం కలిగిస్తుందని, అందువల్లన సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి విచారణ జరిపించి, వరలు తీసుకోవాలని మ అక్రమంగా నిర్మిస్తున్న లేవుట్లపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మండల సిపిఐ పార్టీ అధ్యక్షులు కావలి సురేష్ కోరారు.




### గొలుసుకట్టు చెరువులను కాపాడాలి...

గొలుసుకట్టు చెరువులుగా ఉన్న బొంతపల్లి కుంట, మొగుళ్ళకుంట, ఆలీమియా కుంటకు రావలసిన నీటి ప్రవాహాన్ని, బొంతపల్లి కుంట వద్ద ఉన్న కాలువను ధ్వంసం చేస్తూ, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కాల్వను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, బొంతపల్లి కుంట కాల్వ నుంచి వచ్చే నీటికి అడ్డుకట్ట వేస్తే నీటి ప్రవాహం ఎటు వెళ్లాలనే ప్రశ్నగా మిగిలిపోతుందని, కావలి సురేష్, పలువురు ఆరోపిస్తున్నారు.

# ఘనంగా మేకల మైఖేల్ జన్మదిన వేడుకలు

- సీనియర్ నాయకుడికి శాలువాతో సత్కారం--బండి రమేష్ శుభాకాంక్షలు

**కూకట్ పల్లి, జూన్ 01 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ మేకల మైఖేల్ జన్మదిన వేడుకలు ఆదివారం కూకట్‌పల్లిలోని శ్రీ హేమ దుర్గా భవన్లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను మరింత ప్రత్యేకంగా నిలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ సమక్షంలో మేకల మైఖేల్ కేక్ కట్ చేయగా, అనంతరం ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మైఖేల్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ప్రజాసేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి రమేష్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు, పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్న కార్యకర్తలకు సముచిత గౌరవం లభిస్తుందని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి కష్టపడే ప్రతి నాయకుడు, కార్యకర్తకు భవిష్యత్తులో మంచి అవకాశాలు, బాధ్యతలు దక్కేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేసే నాయకులు, కార్యకర్తల సేవలను పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని పేర్కొన్న ఆయన, ప్రతి ఒక్కరూ ప్రజల మధ్య ఉండి పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, గాలి బాలాజీ, కొప్పిశెట్టి దినేష్ కుమార్, పిడికిటి గోపాల్ చౌదరి, అరవింద్ రెడ్డి, చలసాని నలినీకాంత్, రంగమోహన్, రామారావు, బాబ్జి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మేకల మైఖేల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కెపిహెచ్బి డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, జూన్ 01 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రధానంగా గతంలో నిధులు మంజూరూ అయ్యి జరుగుతున్న నూతన పైపు లైనులు ,రోడ్లు పనులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలని సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం హయాంలో కూకట్ పల్లి నియోజకవర్గం లో కేపిహెచ్.బి డివిజన్ కు వందల కోట్ల నిధులు మంజూరు చేయించి నిరుపేదలకు ఉపయోగపడేటట్లు అనేక కార్యక్రమాలు నిర్వహించుకున్నామని ఇందులో ప్రధానంగా నాలుగో ఫేస్ లోఉంటున్న నిరుపేదలకు, ఇతర ప్రాంతాల వారికి ఉపయోగపడేటట్లుగా అత్యాధునిక సదుపాయాలతో కమ్యూనిటీ హాల్ నిర్మించుకున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కనీసం దాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని, అడిగితే కాంగ్రెస్ నాయకుల దగ్గర తాళాలు ఉంచుకుని ఈ కమ్యూనిటీ హాల్ కు చెత్తాచెదారం బూజులు పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదా అభివృద్ధి? నిరుపేదలకు తక్కువ రుసుముతో వారికి శుభకార్యాలు చేసుకునే విధంగా దీన్ని ఉపయోగించాలని ఉద్దేశంతో కట్టించామని, కనీసం అధికారులు కూడా కాంగ్రెస్ నాయకులకు భయపడి ఇలా ప్రజలకు ఉపయోగపడే ప్రాపర్టీలను నిర్వీర్యం చేస్తున్నారని, ఇప్పటికైనా ప్రజలు దీన్ని గమనించాలని కోరారు. అలాగే మహిళా మండలి భవనం కూడా మహిళలకు ఉపయోగపడే విధంగా నిర్మించామని దాన్ని కూడా ఇదే స్థితిలో తీర్చిదిద్దారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నిరుపేదలకు మంచినీరు ఇబ్బంది రాకుండా పైపు లైనులు, వాటర్ ట్యాంకులు నిర్మించడమే కాకుండా ఉచిత మంచినీటిని అందించామని, ఇప్పుడు నీటి కొరతతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడే పార్కులు, సిమ్మింగ్ పూల్స్ ఇండోర్ స్టేడియంలు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటే కాంగ్రెస్ నాయకులు వాటన్నింటికీ బూజు పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కనీసం ప్రజల గురించి కూడా ఆలోచించడం లేదని, తాను ఎప్పుడూ అభివృద్ధికి సహకరిస్తానని కానీ ఈ విధంగా చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, రాజేష్అ రాయ్, జున్ను సాయి శ్రీనివాస్, పాతూరి గోపి, భారతి, అన్ని విభాగాల అధికారులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## అవశేషాల నిర్వహణతోనే నేల మెరుగైన ఆరోగ్యం

- మండల వ్యవసాయాధికారి రవినాథ్
- పంట అవశేషాలు కాల్చడం చట్ట ప్రకారం నేరం



**యాచారం, జూన్ 01 (ప్రజాజ్యోతి):** పంట కోత తర్వాత పొలంలో మిగిలిపోయిన వరి, మొక్కజొన్న గడ్డి వంటి పంట అవశేషాలను తగలబెట్టడాన్నే పంట వ్యర్థాలను కాల్చడం అంటారని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ చెప్పారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడారు. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల నేల ఆరోగ్యంపై కలిగే . ప్రభావాలను వివరించారు. పొలాలను త్వరగా శుభ్రం చేయడానికి ఒక మార్గం అయినప్పటికీ, నేల ఆరోగ్యం, పర్యావరణంపై దీనికి అనేక హానికరమైన ప్రభావాలు ఉన్నాయని చెప్పారు. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల విలువైన సేంద్రియ కార్బన్ నశిస్తుందన్నారు. నేలలోని జీవ కార్యకలాపాలు తగ్గి నేల ఉత్పాదకత క్షీణిస్తుందన్నారు. ఫాస్ఫరస్, పొటాషియం పాక్షికంగా నష్టపోవడంతో రసాయన ఎరువులపై ఆధారపడటం పెరుగుతుందన్నారు. పంట అవశేషాలు కాల్చడం చట్ట ప్రకారం నేరమన్నారు. పొలాల్లో పంట అవశేషాల నిర్వహణ పద్ధతులను పాటించడం వల్ల నేల ఆరోగ్యం, మెరుగైన పంట ఉత్పాదకత, పర్యావరణ నాణ్యత మెరుగుపడుతుందని అన్నారు.

## పెన్షన్ దారులందరు స్క్రీనింగ్ యించుకోవాలి...

పాపిరెడ్డి నగర్ అధ్యక్షుడు చంద్రారెడ్డి



**కూకట్ పల్లి, జూన్ 01 (ప్రజా జ్యోతి)** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు అందిస్తున్న పెన్షన్ లలో అవకతవకలు జరగకుండా నిజమైన అర్హులకు పెన్షన్ లను సక్రమంగా అందించాలన్న లక్ష్యంతో పెన్షన్ దారులకు స్క్రీనింగ్ నిర్వహించే కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలోని శ్రీశ్రీశ్రీ వీరంజనేయ శివాలయంలో ఆర్.పి.లు స్వాతి, స్వర్ణలత ల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమాన్ని పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ప్రారంభించారు. పెన్షన్ అందుకుంటున్న లబ్ధిదారులు తప్పక స్క్రీనింగ్ చేయించుకోవలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు సక్రమంగా అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని చంద్రారెడ్డి తెలియజేశారు. ఈ నెల 15 వరకు స్క్రీనింగ్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో నేతలు యాదగిరి, సత్యనారాయణ రెడ్డి, వెంకటేష్ గౌడ్, సురేష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా పాన్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తికి రిమాండ్

**అబ్దుల్లాపూర్మెట్ జూన్ 01 (ప్రజాజ్యోతి)** హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత సమయాల్లో పాన్ షాప్ నిర్వహిస్తున్న సయ్యద్ ఇమ్రాన్ రహీమ్ (35), తండ్రి సయ్యద్ అలీ, నివాసం జీ స్కూల్ ప్రాంతం,హయత్‌నగర్‌పై పోలీసులు చర్యలు చేపట్టారని ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపారు.నిషేధిత సమయాల్లో పాన్ షాప్ నిర్వహించినందుకు అతనిపై సెక్షన్ 21/76 సీపీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి 9వ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు.విచారణ అనంతరం న్యాయమూర్తి ఆద్ల భరత్ రెడ్డి నిందితుడిని 2 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం నిందితుడిని చెర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించారు.ప్రజలు ప్రభుత్వ నిబంధనలు, పోలీసు శాఖ సూచనలను పాటిస్తూ నిర్ణీత సమయాల్లో మాత్రమే వ్యాపార కార్యకలాపాలు నిర్వహించాలని హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.




## అక్రమ సెల్లార్ పై చర్యలు తీసుకోవాలి.



**రంగారెడ్డి జూన్ 1( ప్రజా జ్యోతి):** అక్రమ సెల్లార్, ఇంటి పర్మిషన్ తో కమర్షియల్ నిర్మాణం చేపడుతున్న భవనంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం టి ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ నరసింహ మాదిగ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మనసురాబాద్ డివిజన్ పెద్ద అంబర్పేట్ సర్కిల్ పరిధిలో రోడ్ నెంబర్ -1 , సూర్యోదయ నగర్ కాలనీ లో 175 గజాలను అక్రమ సెల్లార్ నిర్మాణం, ఇంటి పర్మిషన్ తో కమర్షియల్ నడుపుతున్నాడని, ఎలాంటి ఫైర్ సేఫ్టీ లేకుండా రెస్టారెంట్ ను కొనసాగిస్తున్నాడని ఆ బిల్డింగ్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిబ్రవరి నెలలో ఇదే విషయంపై డిప్యూటీ కమిషనర్, ఏప్రిల్ నెలలో ఏం ఏం సి కమిషనర్ కి కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఆ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

## కనకమామిడిలో అక్రమ మైనింగ్‌పై ప్రజావాణిలో ఫిర్యాదు

**మొయినాబాద్, జూన్ 1 (ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని కనకమామిడి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని ఆరోపిస్తూ గ్రామస్తులు, రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగిరెడ్డి సోమవారం చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, నేషనల్ హైవే పనుల పేరుతో కొండలను విచ్చలవిడిగా తవ్వి వంద మీటర్లకు పైగా లోతైన గుంతలు తీయడంతో పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆరోపించారు. పేదలకు కేటాయించిన ఇండ్ల పట్టాల భూములు ఉన్న సర్వే నంబర్లలో కూడా మైనింగ్ కొనసాగుతోందని, రాత్రి వేళల్లో భారీ యంత్రాలతో తవ్వకాలు జరుగుతున్నాయని తెలిపారు. మైనింగ్ సంస్థ ప్రతినిధులను అనుమతుల గురించి ప్రశ్నిస్తే సరైన సమాధానం ఇవ్వకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపివేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన అధికారులు సంబంధిత శాఖల ద్వారా వివరాలు సేకరించి పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. అక్రమ మైనింగ్‌పై సమగ్ర విచారణ జరిపి పర్యావరణాన్ని కాపాడాలని గ్రామస్తులు కోరారు. చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## జలమండలి కార్మికుల శ్రేయస్సు, సంక్షేమం కోరే తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ ను గెలిపించండి

తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ (టీజేఈయూ) అధ్యక్ష అభ్యర్థి మొగుళ్ళ రాజిరెడ్డి విజ్ఞప్తి



**కూకట్ పల్లి, జూన్ 01 (ప్రజా జ్యోతి) :** జూన్ 6 న జరిగే జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల సందర్భంగా ఐఎన్‌టీయూసీ అనుబంధ తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ గుర్తు త్రిశూలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ హైదరాబాద్, కుత్బుల్లాపూర్, జలమండలి కార్యాలయంలో సోమవారం ఉద్యోగ, కార్మికులను కలసి ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు, తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ (టీజేఈయూ) అధ్యక్ష అభ్యర్థి మొగుళ్ళ రాజిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జలమండలి కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి కట్టుబడి ఉద్యోగ, కార్మికుల అనేక సమస్యలను పరిష్కరించమని తెలిపారు. తమ దృష్టికి తీసుకువస్తే సెక్షన్ నుండి సెక్షన్ ట్రాన్స్ఫర్ చేయిస్తామన్నారు. కారుణ్య నియామకాల సమస్యను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తామన్నారు. హైదరాబాద్ వాటర్ వర్క్స్ కామ్ గార్ యూనియన్ అధ్యక్షులు రాంబాబు యాదవ్ గతంలో గుర్తింపు సంఘం అధ్యక్షులుగా ఉంది, కార్మికుల ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని, అవినీతి, కార్మిక వ్యతరేక విధానాలకు పాల్పడ్డ రాంబాబు యాదవ్ ను ఓడించాలని కోరారు. జూన్ 6 న జరిగే జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ అనుబంధ తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ త్రిశూలం గుర్తుకు కార్మికులు తమ ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని మొగుళ్ళ రాజిరెడ్డి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఆర్.డి. చంద్రశేఖర్, వై. నాగన్న గౌడ్, నేతలు నల్ల సంజీవ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చలపతి, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ అధ్యక్షులు కె. రాజిరెడ్డి, టి. పి.సి.సి రాష్ట్ర ప్రోటికల్ ఁ కో ఆర్డినేషన్ కమిటీ వైస్ చైర్మన్ బి. కిషోర్ కుమార్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ మహిళా నాయకురాలు శ్రీదేవి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రవికాంత్ గౌడ్, నేతలు రిజవం ఘోఉసే హాశం , వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఈ. చంద్రశేఖర్, ఏఐటీయూసీ నాయకులూ రమేష్, యూనియన్ నాయకులు రిజ్వాన్, గౌస్, హాశం, రాజి రెడ్డి, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో రెసోనెన్స్ విజయ కేతనం

- వందలాది మంది విద్యార్థులకు ఐఐటీ సీట్లు ఖాయం





**శేరిలింగంపల్లి, జూన్ 01 (ప్రజాజ్యోతి):** జేఈఈ అడ్వాన్స్‌డ్ 2026 ఫలితాలలో రెసోనెన్స్ జూనియర్ కాలేజీలు విజయ కేతనం ఎగుర వేశాయి. ఓపెన్, ఇతర కేటగిరీలలో పదిహేడు మంది విద్యార్థులు వెయ్యి లోపు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. రెసోనెన్స్ వివిధ క్యాంపస్‌ల నుంచి 185 మందికి పైగా విద్యార్థులు దేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటీలలో ప్రవేశాలు పొందనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెసోనెన్స్ విద్యా సంస్థల డైరెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో మా విద్యార్థుల ప్రదర్శన అద్భుతమన్నారు.ఇది వారి కష్టాన్ని, సబ్జెక్టుపై ఉన్న స్పష్టతను,రాణించాలన్న పట్టుదలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.ఈ విజయానికి కారణమైన ప్రతి విద్యార్థికి అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లో ఉన్న ఫ్యాకల్టీ, అకడమిక్ బృందాలు విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, ప్రాక్టీస్, ప్రేరణను అందించాయన్నారు.భవిష్యత్తు ఐఐటియన్లను తీర్చిదిద్దే మా ప్రయాణాన్ని కొనసాగించడానికి ఈ ఫలితాలు మాకు మరింత స్ఫూర్తిని ఇచ్చాయన్నారు.జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలలో మరొక విజయవంతమైన సంవత్సరంతో,ఐఐటీ-జేఈఈ కోచింగ్‌లో అగ్రగామి సంస్థలలో ఒకటిగా తన ఖ్యాతిని మరింత బలోపేతం చేసిందన్నారు.ఓపెన్ కేటగిరీ, వెయ్యి లోపు టాప్ ర్యాంకర్లు అభినవ్ చిట్టూరి 11వ ర్యాంకు, గంటా ప్రజ్ఞేష్ 94వ ర్యాంకు, సపవత్ పావన సమీక్ష 105వ ర్యాంకు, శెట్టిపల్లి అన్వితరెడ్డి 190వ ర్యాంకు, చీర మనస్విని 273వ ర్యాంకు, బదావత్ అక్షిత్ 315వ ర్యాంకు, బోర్నెల్ హర్షిత్ కుమార్ 397వ ర్యాంకు, బునేటి ఆదిత్యరెడ్డి 435వ ర్యాంకు, పవార్ కరణ్ పాండు 602వ ర్యాంకు, ఆదిత్య కృష్ణ వర్రే 790వ ర్యాంకు, మంద సాత్విక్ 803వ ర్యాంకు, తిష్య ఈశ్వర్ కొంకటి 804వ ర్యాంకు, సమృద్ధ్ భట్టాచార్య 889వ ర్యాంకు, రేవంత్ వంగాల 956వ ర్యాంకు, ప్రేమ్ కుమార్ కే 959వ ర్యాంకు, బోడ ప్రీతం 960వ ర్యాంకు, సాకేత్ రెడ్డి బొమ్మడి 990వ ర్యాంకు. రెసోనెన్స్ జూనియర్ కాలేజీలు గురించి రెసోనెన్స్ జూనియర్ కాలేజీలు (హైదరాబాద్) 2018లో పూర్ణచంద్రరావు నర్రా గారిచే నగరంలో ఒకే ఒక్క క్యాంపస్‌తో ప్రారంభించబడింది. ఎంపీసీ, బైపీసీ గ్రూపులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ.. ఐఐటీ-జేఈఈ, నీట్, ఇతర పోటీ పరీక్షలకు ఇంటిగ్రేటెడ్ శిక్షణను అందిస్తుంది. నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ, క్రమశిక్షణతో కూడిన ప్రిపరేషన్, ఫలితాల ఆధారిత విధానం ద్వారా రెసోనెన్స్ జూనియర్ కాలేజీలు అద్భుతమైన విద్యా ఫలితాలు అందిస్తున్నాయి. కేవలం ఏడు సంవత్సరాలలో రెసోనెన్స్ హైదరాబాద్‌కు చెందిన 6100 మందికి పైగా విద్యార్థులు ఐఐటీలు, నిట్‌లు, ట్రిపుల్ ఐఐటీలు, ఎయిమ్స్ ఇతర అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో సీట్లు సాధించారు. జూనియర్ కాలేజీల విభాగంలో సాధించిన ఈ అపారమైన విజయ స్ఫూర్తితో రెసోనెన్స్ ఇప్పుడు స్కూల్స్, ఈ-లెర్నింగ్, ఫౌండేషన్ సెంటర్స్, గ్లోబల్ స్టడీస్ రంగాలలో కూడా విస్తరించింది. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 50 పైగా క్యాంపస్‌లు ఉన్నాయి.

# పుష్కరాల తెలంగాణ అష్టకష్టాల నుంచి అభివృద్ధి దాకా...



**హైదరాబాద్ :** ఆదిలాబాద్ అడవుల నుంచి ఖమ్మం గుమ్మం దాకా, పాలమూరు పల్లెల నుంచి మెతుకుసీమ గడపల దాకా, ఓరుగల్లు కోటల నుంచి హైదరాబాద్ గల్లీల దాకా వినిపించిన ఆకాంక్ష తెలంగాణ. ఇందూరు, కరీంనగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల ప్రజలు అలుపెరగక పోరాడి సాధించుకున్న గడ్డ ఇది. వందల వేలమంది చావును ముద్దాడి, తమ ఊపిరిని ధారపోసి తెచ్చుకున్న స్వరాష్ట్రం త్యాగాల పునాదిపై నిర్మితమైంది. 'మా కొలువులు మాగ్గావాలె' అనే నినాదం ఉవ్వెత్తున ఎగసి, దశాబ్దాల పాటు రగులుతూనే ఉంది. ఆరు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానం చివరకు 2014 జూన్ రెండో తేదీన సఫలీకృతమై, భారతదేశపు 29వ రాష్ట్రంగా తెలంగాణ ఉద్భవించింది. ఈ సువర్ణ అధ్యాయం వెనుక దాగి ఉన్న కీలక ఘట్టాలను, మైలురాళ్లను స్మరించుకోవడం మన బాధ్యత. నిజాం పాలనలో ఉన్న ఈ ప్రాంతం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ స్టేట్‌గా భారత యూనియన్‌లో విలీనమైంది. అనంతరం 1956 నవంబర్ 1న భాషాప్రయుక్త రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఆంధ్ర రాష్ట్రంతో విలీనం చేయబడి ఆంధ్రప్రదేశ్‌లో భాగమైంది. భౌగోళిక, సంస్కృతిక వైవిధ్యం కలిగిన ఈ ప్రాంతం విలీనం కావడం వెనుక ఎన్నో ఆశలు, ఆకాంక్షలు దాగి ఉండేవి. అధికార పంపిణీలో సమతుల్యత కోసం నాటి మేధావులు పెద్ద మనుషుల ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో జనాభా నిష్పత్తి పాటించాలని, తెలంగాణలో స్థిరపడాలంటే 12 ఏళ్ల నివాస నిబంధన ఉండాలని నిర్ణయించారు. కేబినెట్‌లో 40 శాతం మంత్రి పదవులు తెలంగాణకు కేటాయించడం, ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రాంతం వారైతే ఉప ముఖ్యమంత్రి తెలంగాణ వారై ఉండాలని కచ్చితమైన షరతులు విధించారు.ఈ ఒప్పందాలు కాగితాలకే పరిమితం కావడం తెలంగాణ సమాజంలో తీవ్రమైన అసహనాన్ని, నిరసనను రేకెత్తించాయి. తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటా నిధులు పక్కదారి పట్టడం ఆందోళనలను మరింత తీవ్రతరం చేశాయి. వశిష్ట భార్గవ కమిటీ వెల్లడించిన గణాంకాల ప్రకారం 1956 నుంచి 1968 మధ్య కాలంలో రూ. 28.3 కోట్ల తెలంగాణ మిగులు నిధులు ఆంధ్రా ప్రాంతానికి మళ్లించబడ్డాయి. ముల్కీ నిబంధనలను కాలరాస్తూ 4500 మంది ఆంధ్రా ఉద్యోగులు తెలంగాణలో పని చేయడం నిరుద్యోగ యువతను ఆవేదనకు గురిచేసింది. ఈ వివక్షపై 1969లో జరిగిన తొలి దశ ఉద్యమం మర్రి చెన్నారెడ్డి సారథ్యంలో రాజకీయ రూపం దాల్చినా, అది ఆశించిన లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. ఈ వైఫల్యం తర్వాత ఉద్యమ తీవ్రత కొంతకాలం తగ్గినట్లు కనిపించినా, నిప్పురవ్వలు లోలోపల రగులుతూనే ఉన్నాయి.కొత్త శతాబ్దంలో తెలంగాణ ఆకాంక్షలు మళ్లీ ఉధృతమయ్యాయి. 2001లో కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి ప్రత్యేక రాష్ట్ర సాధనను ప్రధాన ఎజెండాగా తీసుకుంది. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో జతకట్టినప్పటికీ ఆశించిన ఫలితం రాకపోవడంతో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి టీఆర్ఎస్ వైదొలిగింది. 2006లో కేంద్ర మంత్రి పదవికి, ఎంపీ పదవికి కేసీఆర్ రాజీనామా చేసి, ఉపఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవడం ద్వారా తెలంగాణ సెంటిమెంట్‌ను మరోసారి దేశం దృష్టికి తీసుకెళ్లారు. 2008లో కూడా ఇదే ఒరవడిని కొనసాగించడం ద్వారా ఉద్యమ తీవ్రతను చాటారు. ప్రజల నాడిని పట్టుకున్న కేసీఆర్, రాజకీయ ఎత్తుగడలతో ఉద్యమాన్ని మలుపు తిప్పడంలో విజయం సాధించారు.2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఉద్యమ గమనాన్ని ఒక్కసారిగా మార్చేసింది. 'తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో' అనే నినాదం మారుమోగుతుండగా, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ఈ దీక్షా ఫలితంగా 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు అప్పటి కేంద్ర హోంమంత్రి చిదంబరం ప్రకటించారు. ఆ తర్వాత సమైక్యాంధ్ర ఉద్యమాలతో పరిస్థితులు సంక్లిష్టంగా మారినా, శ్రీకృష్ణ కమిటీ నివేదిక అనంతరం రాజకీయ పరిణామాలు వేగంగా సాగాయి. చివరకు 2013 అక్టోబర్ 3న కేంద్ర మంత్రివర్గం తెలంగాణ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పార్లమెంటు వేదికగా సుదీర్ఘ చర్చల తర్వాత, 2014 ఫిబ్రవరి 18న లోక్ సభలో, ఫిబ్రవరి 20న రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది.మలిదశ ఉద్యమంలో ఎందరో త్యాగధనులు తమ ప్రాణాలను అర్పించారు. 2009 నవంబర్ 29 నుంచి డిసెంబర్ 3 వరకు ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది. కేసీఆర్ అరెస్ట్‌కు నిరసనగా ఎల్బీ నగర్ చౌరస్తాలో శ్రీకాంతాచారి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నారు. మూడు రోజుల పాటు మృత్యువుతో పోరాడి డిసెంబర్ 3న అమరుడయ్యారు. మలిదశ ఉద్యమంలో తొలి అమరుడిగా చరిత్రలో నిలిచిన శ్రీకాంతాచారి త్యాగం ఎందరినో కదిలించింది. డిసెంబర్ 23న ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు వ్యతిరేకంగా సీమాంధ్రలో ఉద్యమాలు పెరగడం, అక్కడ ఎంపీలు రాజీనామా చేయడం వంటి పరిణామాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రక్రియను తాత్కాలికంగా హోల్డ్‌లో పెట్టింది. అయినప్పటికీ వెనకడుగు వేయకుండా తెలంగాణ సమాజం పోరాటాన్ని కొనసాగించింది.కాంగ్రెస్, బీజేపీ మద్దతుతో పార్లమెంటులో ఆమోదం పొందిన ఈ బిల్లుకు మార్చి 1న రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆమోద ముద్ర వేయడంతో గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. అన్ని చట్టపరమైన ప్రక్రియలు పూర్తి చేసుకుని 2014 జూన్ 2న తెలంగాణ స్వయంప్రతిపత్తి కలిగిన రాష్ట్రంగా ఆవిర్భవించింది. ఆ రోజు నుంచి నేటి వరకు తెలంగాణ ప్రజానీకం ప్రతి ఏటా జూన్ 2ను ఆవిర్భావ దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నారు. ప్రతి ఏటా అమరవీరుల స్తూపం వద్ద ముఖ్యమంత్రి నివాళులు అర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించడం ఆనవాయితీగా మారింది. ఈ ఉత్సవాలు కేవలం సంబరాలు మాత్రమే కాదు, సాధించిన ప్రగతిని సమీక్షించుకునే వేదికలు.2026 నాటికి తెలంగాణ పదకొండు ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని, పన్నెండవ ఏట అడుగుపెట్టింది. వేలాది మంది త్యాగధనుల కన్నీటి చుక్కలే నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి ప్రాణం పోశాయని, ఈ ప్రస్థానం సమున్నతమైనదని గతం చెబుతున్న సత్యం. గడిచిన కాలంలో రాష్ట్రం సాధించిన ప్రగతి, ఎదుర్కొన్న సవాళ్లు రాబోయే తరాలకు దిక్సూచిగా మారుతున్నాయి. పరిపాలనా సంస్కరణల ద్వారా 33 జిల్లాల ఏర్పాటు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధి వంటివి అద్భుతమైన మైలురాళ్లు. తెలంగాణ కీర్తిని దశదిశలా చాటిచెప్పే దిశగా రాష్ట్ర ప్రగతి నిరంతరం కొనసాగుతూనే ఉంది. ఈ స్ఫూర్తితోనే భావి తరాలు అభివృద్ధి బాటలో మరింత వేగంగా దూసుకుపోవాలని ఆకాంక్ష.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతి పత్రము అందజేసిన వివో ఏలు

-పని భారంతగ్గించాలి

-సమాన వేతనం కల్పించాలి

-వివోఏలకు సిసిలుగా ప్రమోషన్ ఇవ్వాలి

సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం చేస్తా

-వివోఏల ధ్యక్షుడు నర్సింలుగౌడ్

**బషీరాబాద్ జూన్ 1 (ప్రజాజ్యోతి)** బషీరాబాద్ మండల కేంద్రంలో సమైక్య భవనం ముందు వివోఏల ధర్నా 15వ రోజుకు చేరింది. వివో ఏలుధర్నాచేస్తూ ఐకెపి కార్యాలయం నుండి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వివోఏల సమస్యల గురించి వినతి పత్రం రాసి అంబేద్కర్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు నరసింహులు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఐకెపి వివో ఎలా ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు సమ్మె పోరాటము ఆగదు. 58 జీవో సవరించాలని అన్నారు.



గ్రామాల్లో సంఘాల ద్వారా అనేక భారం పడుతుంది ఒక్కొక్క గ్రామంలో 10 నుంచి 20, పెరిగినాయి పని ఎక్కువైంది , జీతాలు తక్కువైనాయి. వివోఏ లకు కనీసం 20వేల జీతం పెంచాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము ప్రభుత్వము వెంటనే స్పందించి మా డిమాండ్స్ నెరవేర్చాలని వివో ఎలా సభ్యులు కోరుకుంటున్నారు. మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు రాష్ట్ర వివోఏలు డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని విన్నవించుకుంటున్నాము. పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే రిలీజ్ చేయాలి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం విరుద్ధశీ చేయడం సరి కాదని వివో ఏలు అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, బుగ్గోజి, సాయిలు, సూర్య, కవిత, రేణుక భాగ్యమ్మ, చిత్ర, జయమ్మ, ఈశ్వరమ్మ, భీమప్ప, పలు గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

# కేసారంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతన కమిటీల ఏర్పాటు

- గ్రామ స్థాయి నుంచి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం -

- మండల అధ్యక్షుడు మన్నే శంకర్ యాదవ్

**మోమిన్ పేట్. జూన్ 1 ప్రజా జ్యోతి ):** వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాల కమిటీలను ఘనంగా ఏర్పాటు చేశారు. పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో ఈ కమిటీలను నియమించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా దప్పు ఆనందం, ఉపాధ్యక్షులుగా లాయక్ అలీ, రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా గుజ్జరి మహిపాల్, కార్యదర్శులుగా దప్పు నర్సింలు, గుజ్జరి అశోక్, మల్లేశం, సహాయ కార్యదర్శులుగా సురేందర్, విజయ్ కుమార్, వెంకటేష్, శ్రీకాంత్లను ఎన్నుకున్నారు.

అలాగే పార్టీ అనుబంధ విభాగాల కమిటీలను కూడా ఏర్పాటు చేశారు. బీసీ సెల్ అధ్యక్షుడిగా అబ్బెంగి సురేష్, ఉపాధ్యక్షుడిగా శివానంద్, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా దావల్జి ఖలీల్, ఉపాధ్యక్షుడిగా ఫయాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పీ. సుదర్శన్, ఉపాధ్యక్షుడిగా శాంసన్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కద్పుర్ల శ్రీకాంత్, దప్పు.సుకుమార్, కిసాన్ సెల్ అధ్యక్షుడిగా



దప్పు మాణయ్య, మహిళా కమిటీ అధ్యక్షులుగా లక్ష్మీగారి కవిత, సత్యమ్మలను నియమించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నే శంకర్ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు చంద్రయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి సుభాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు కట్టుబడి ఉందన్నారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయడంతో పాటు ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను



చేరవేయడంలో కొత్త కమిటీలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం, సామాజిక న్యాయం, యువతకు ప్రాధాన్యత, రైతుల సంక్షేమం, మహిళా సాధికారత లక్ష్యాలతో ఈ కమిటీలు పనిచేయనున్నాయని తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజల మధ్య ఉండి సేవలందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన ప్రతినిధులు, మహిళా నాయకులు, గ్రామ పెద్దలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల చిరునవ్వులకు 'కళ్యాణలక్ష్మి' భరోసా

- ఎమ్మెల్యే కాలే యాదయ్య

- 38 కుటుంబాలకు రూ.38 లక్షల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**చేవెళ్ల, జూన్ 01 (ప్రజా జ్యోతి):** పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక అండగా నిలుస్తున్న కళ్యాణలక్ష్మి పథకం ఎన్నో కుటుంబాలకు వరంగా మారిందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో చేవెళ్ల మండలం, మున్సిపాలిటీ పరిధికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "పేదింటి ఆడబిడ్డ చిరునవ్వే కళ్యాణలక్ష్మి పథకం విజయానికి నిదర్శనం" అని అన్నారు. చేవెళ్ల మండలం, మున్సిపాలిటీ పరిధికి చెందిన 38 మంది లబ్ధిదారులకు రూ.38,00,618 విలువైన చెక్కులను అందజేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంక్షేమ పథకాల అమలులో



తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, పేద ప్రజల సంక్షేమం, అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు దావల్గారి గోపాల్ రెడ్డి, మంగలి కళ్యాణి యాదగిరి, తాళ్లపల్లి



నరసింహులు, మాధవి యాదిరెడ్డి, సర్పంచులు రామచంద్రయ్య గౌడ్, మైపాల్ రెడ్డి, గాడిచెర్ల శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, కేసారం శ్రీనివాస్, రామ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మైనార్టీ నాయకుడు అబ్దుల్ గని, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పచ్చని పంట పొలాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు తగదు.

- షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.

- డంపింగ్ యార్డ్ వ్యతిరేకిస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి వినతిపత్రం అందజేత.

- పాల్గొన్న డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణ.

**కొత్తూర్ జూన్ 01 (ప్రజా జ్యోతి):** పచ్చని పంట పొలాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి రైతుల ప్రాణాలు తీయొద్దని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు ఎన్నో సత్యనారాయణ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ... కాలుష్య పరిశ్రమలతో కొత్తూరు ప్రాంతం ఎంతో నష్టపోయిందని అన్నారు. గత ప్రభుత్వం ఐటి పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ చేస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ కేటాయించడం ఏమాత్రం సబబు కాదన్నారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు భారీ ర్యాలీగా జిల్లా కలెక్టరేట్ కు బయలుదేరి కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు వంకాయల నారాయణరెడ్డి మాజీ జెడ్పిటిసి ఎంఏ శ్రీలత సత్యనారాయణ రాజ్యలక్ష్మి,మాజీ సర్పంచులు వడ్డే



తులసమ్మ బాలయ్య, జిల్లాల వెంకటరెడ్డి, మాణిక్ రెడ్డి, గోపాల్ నాయక్ సున్నాల గణేష్ తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో వికారాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరూ విద్యార్థులు ఎంపిక



**మోమిన్ పెట్. జూన్ 1 ప్రజా జ్యోతి )** వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ వికారాబాద్, లోకల్ గైడ్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో లక్కీ డీప్ ద్వారా ఎంపికైన విధ్యార్థులు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వికారాబాద్ జిల్లా 2026-27 సంవత్సరమునకు వికారాబాద్ జిల్లా లో ఎస్సీ విద్యార్థులకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కు 1 వ తరగతి లో ప్రవేశము కొరకు లక్కీ ద్వారా విధ్యార్థులను జిల్లా అడిషనల్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఐఏఎస్ లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది.




1. మళ్ళా చరణ్ తండ్రి మాలా గోవింధప్ప, గ్రామం మిట్టబాస్పల్లి, మండలం తాండూర్, వికారాబాద్ జిల్లా.
2. తలారి తేజస్విని తండ్రి తలారి జగన్, గ్రామం,ఎన్కతల మండలం మొమిన్ పేట్ వికారాబాద్ జిల్లా

జిల్లా నుండి ఇద్ధరు విద్యార్థులను జిల్లా అడిషనల్ కలెక్టర్ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి , జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మరియు జిల్లా వెనుక బడిన తగతుల అభివృద్ధి అధికారి పాల్గొన్నారు.

## తాండూర్ ఏడీఏ గా కే అరుణ

-పలువురు ఏ ఈ ఓ ల బదిలీ

**తాండూరు జూన్ 1 ప్రజా జ్యోతి :-** తాండూర్ సబ్ డివిజన్ వ్యవసాయ అధికారిగా కే అరుణ బదిలీపై రానున్నారు. అదేవిదంగా క్లస్టర్ వ్యవసాయ అధికారులుగా విధులు నిర్వహిస్తున్న (ఏఈఓ)లు కే .శ్రీనివాస్ బెల్కటూర్ ఏఈ వో మొయినాబాద్ కు బదిలీపై వెళ్లగా అంతారం (ఎఈఓ) క్లస్టర్ వ్యవసాయ అధికారి ఎన్ శివకుమార్ షాబాద్, కు బదిలీ కాగా అంతారం ఎఈఓ గా సుధా బాధ్యతలు చేపట్టనున్నారు. పెద్దేముల్ మండలం కందనెల్లి ఏఈవో స్వాతి కందుకూరు, యాలాల మండలం కోకట్ ఏఈవో మదన్ నవాబ్పేట్, జుంటుపల్లి ఏఓవో మహేష్ తుర్కలపల్లి, రాస్నం ఏఈవో శిరీష చౌడపూర్, మండలాలకు బదిలీ కాగా,తాండూరు మండలం కరణ్కోట్ క్లస్టర్ ఏ ఈ ఓ గా ఎండీ వసీం అలాగే బషీరాబాద్ మండలం మంతట్టి క్లస్టర్ వ్యవసాయ అధికారిగా సౌమ్య శెట్టి,బదిలీపై రానున్నట్లు వ్యవసాయ శాఖ కార్యాలయం ద్వారా తెలిసింది.

## ఉద్యమకారుల హక్కులను సాధించాలి

-తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకుడు పిడమర్తి రవి

**తాండూరు జూన్ 1 ప్రజా జ్యోతి :-** తాండూర్ పట్టణం గంజి మార్కెట్ యాడ్ లోని సమావేశ మందిరంలో హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో





ఏర్పాటుచేసిన తెలంగాణ ఉద్యమకారుల ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి రవి హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులు ప్రత్యేక గుర్తింపు పొందిన వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ( తెలంగాణ రక్షణ సేన ) పార్టీ తాండూర్ నియోజకవర్గ ఇన్చార్జి వీరమణి, ఉద్యమకారులు, విద్యార్థి సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపీడీవోగా బన్సీలాల్ బాధ్యతల స్వీకరణ





**చేవెళ్ల, జూన్ 01 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా బన్సీలాల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు చేవెళ్ల ఎంపీడీవోగా విధులు నిర్వహించిన హిమబిందు బదిలీపై మొయినాబాద్‌కు వెళ్లడంతో, ఆమె స్థానంలో బన్సీలాల్ నియమితులయ్యారు. గతంలో ఫరూక్‌నగర్ ఎంపీడీవోగా సేవలందించిన బన్సీలాల్, సోమవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం బన్సీలాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంతో పాటు మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిబద్ధతతో పనిచేస్తానని పేర్కొన్నారు.

## ఘనంగా బీరప్ప కామరాతి కల్యాణ మహోత్సవం

**ఉప్పల్, జూన్ 1, ప్రజా జ్యోతి :** పీర్జాదిగూడలో నిర్వహించిన బీరప్ప కామరాతి కల్యాణ మహోత్సవంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్.వి. ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ బీరప్ప కామరాతి కల్యాణ మహోత్సవం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయి. యువత మన ఆచారాలను, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉంది. భక్తులందరికీ బీరప్ప స్వామి ఆశీస్సులు లభించి సుఖశాంతులు ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కుర్ర శ్రీకాంత్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com